

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 11 మార్చి, 2025 8 పేజీలు

యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి:రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈ నెల 12వ తేదిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం యువత పోరు పోస్టర్లను వైకాపా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా యువతకు ఇచ్చిన హామీలో భాగంగా యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. యువతకు బాసటగా నిలుస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు 12వ తేదిన బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని, అందుకు ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో విధ్యార్థిని, విధ్యార్థులు వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న గృహాలకు అదనపు ఆర్థిక సహాయం:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: 2019-24 మధ్యకాలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశలలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తి చేయడానికి అదనంగా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి. ఈ మేరకు నూతనంగా ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు నేడు జిల్లాకు అందాయన్నారు. స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి అందరికీ ఇల్లు ఏర్పరచాలనే దృఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా పీఎంఎవై 1.0లో ఇల్లు మంజూరై, ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. జిల్లాలో దాదాపు 25 వేల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ

2

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు

జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తులపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, డీఆర్డీఏ, మెప్మా పిడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి:ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం :ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాల యంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి శ్రీ ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు.

చట్టం ప్రకారం న్యాయం జరిగేలా చూడండి: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను, చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా భరోసా కల్పించాలని, పోలీసులు నిష్పక్షపాతంగా చట్ట ప్రకారం దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ

2

బ్రహ్మ సాగర్ రిజర్వాయర్‌పైన రోడ్డుకు మోక్షం ఎన్నడు ?

ఎన్ని ప్రభుత్వాలు మారినా పార్కు అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : కేంద్ర పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ వద్ద రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పైన రోడ్డంతా దెబ్బతిని గుంతలు ఏర్పడినాయి. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుమారు ఎనిమిది కోట్ల రూపాయలతో రోడ్లు అభివృద్ధి కోసం టెండర్ పిలుస్తున్నామని ప్రజా ప్రతినిధులు అధికారులు తెలిపారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఈ ప్రభుత్వంలో అయిన బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పైన రోడ్డుకు మోక్షం కలిగేనా అని అదేవిధంగా పార్క్ కూడా అభివృద్ధికి నోచుకోకపోవడం ఈ ప్రభుత్వం అయినా బ్రహ్మ సాగర్ మార్పులు గెస్ట్ హౌస్ వద్ద పార్కులను అభివృద్ధికి తెచ్చేందుకు కృషి చేయాలని పలువురు ప్రజలు యాత్రికులు ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పటికైనా ఈ మండల వాసిగా మైదుకూరు శాసనసభ్యులు తన సొంత మండలం అభివృద్ధి చేస్తానని పదేపదే ప్రెస్ మీట్ లో చెప్పడం జరుగుతుంది. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన బ్రహ్మ సాగర్ రోడ్లు పార్కులు అభివృద్ధి తప్ప ఏ ప్రభుత్వం చేయడం లేదు. 2014లో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి,

పుట్టా సుధాకర్ యాదవ్ కలిసి ప్రాజెక్టులు పరిశీలన చేసిబ్రహ్మ సాగర్ బ్రహ్మ సాగర్ వద్దకు వచ్చి కొన్ని హామీలు

2

బ్రహ్మ సాగర్ రిజర్వాయర్‌పైన రోడ్డుకు మోక్షం ఎన్నడు ?

(మొదటి పేజి తరువాయి) ఇచ్చారు. కానీ అమలుకు నోచుకోలేదు. వైసిపి అధికారంలోకి వచ్చిన రిజర్వాయర్ కి నీరు తప్ప అభివృద్ధి పైన దృష్టి పెట్టలేదు. కానీ బ్రహ్మ సాగర్ లీకేజీ పనుల కోసం వాహనాలు మెటీరియల్ తీసుకెళ్లేందుకు వాహనాలు వెళ్లడంతో రోడ్డంతా దెబ్బతిని గుంతలమిట్టగా మారింది. అయితే ఈ ప్రభుత్వమైనా బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న పార్కులు రోడ్లకు అభివృద్ధిలోకి తెస్తారని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి వివిధ రాష్ట్రాల నుండి నిత్యం బ్రహ్మంగారి దర్శించుకొని భక్తులు వచ్చి దర్శనం అనంతరం బ్రహ్మ సాగరం తిలకించేందుకు భక్తులు వస్తారని ఈ వివిధ జిల్లాల ప్రాంత ప్రజలు కూడా బ్రహ్మ సాగర్ ను తిలకించేందుకు వస్తుంటారు కానీ అక్కడ సరైన వసతులు లేవు. గతంలో పార్కుల్లో కొంత విశ్రాంతి తీసుకునే వారు. కంపచెట్లన్నీ పిచ్చి మొక్కలు పెరగడంతో అక్కడ విషపురుగులు సంచరిస్తూ అడవి పందులు ప్రజలకు భయందోళలను కల్పిస్తున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 2007 సంవత్సరంలో అప్పటి ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బ్రహ్మ సాగర్ ప్రారంభోత్సవానికి చేసిన అభివృద్ధి తప్ప, మరొకటి లేదు,అప్పటినుండి ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన అభివృద్ధికి నోచుకోకపోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత వాసిగా మైదుకూరు శాసనసభ్యులు దృష్టి పెట్టి బ్రహ్మసాగర్ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు యాత్రికులు కోరుకుంటున్నారు.

అసంపూర్తిగా ఉన్న గృహాలకు అదనపు ఆర్థిక సహాయం:కలెక్టర్

(మొదటి సేజి తరువాయి) గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. గృహ నిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ. 1.80లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ 50వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. ఏప్రిల్ 20 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ శివయ్యను కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు ఏవైనా సందేహాలు ఉంటే గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ 7093931084 నెంబర్ కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చన్నారు.

చట్టం ప్రకారం న్యాయం జరిగేలా చూడండి: ఎస్పీ

(మొదటి పేజి తరువాయి) ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పాలన్నారు.

మల్లు సుబ్బారెడ్డి కుటుంబానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర- అట్లూరు: అట్లూరు మండలం తంబల్లగొంది గ్రామ పంచాయితీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు మల్లుసుబ్బారెడ్డి గారి మృతికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మరియు బద్వేల్ శాసనసభ్యులు సుధ లు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. సోమవారం వారి స్వగృహంలో మల్లుసుబ్బారెడ్డి మృతి దేహం పై ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మరియు సుధ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అట్లూరు జడ్పిటిసి అందూరి రామకృష్ణ రెడ్డి, పార్టి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి, పెరుగు గంగయ్య ,ఎంపీటీసీ రమణమ్మ, పొన్నవోలు. బ్రహ్మానంద రెడ్డి, ముత్తుకూరు శ్యామ్ పార్టీ నాయుకులు శివారెడ్డి,గంగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, సింగారపు వెంకట సుబ్బారెడ్డి, ఆర్. మనోహర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

మల్చింగ్ విధానంపై రైతుల ఆసక్తి

విశాలాంధ్ర-పులివెందుల: వ్యవసాయంలో మల్చింగ్ విధానంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. బిందు, తుంపర సేద్యాల తరహాలో ఈ మల్చింగ్ విధానంపై ఇప్పుడిప్పుడే రైతులు వివిధ పంటలను సాగు చేసేందుకు ఉత్సాహం కనబరస్తున్నారు. ఈ విధానం కూడా ఎంతో ఊరటకలిస్తుందని రైతులు చెబుతున్నారు. ఈ సరికొత్త ప్రయోగం ద్వారా ఆశించిన ప్రయోజనాలు పొందే అవకాశం ఉన్నట్లు రైతులు వివరించారు. మొక్కచుట్టూ వ్యాపించి ఉన& వేరు వ్యవస్థను ఏదైనా పదార్థంతో కప్పడాన్ని మల్చింగ్ అంటారు. కృత్తిమంగా తయారు చేసే ప్లాస్టిక్ షీట్‌తోనూ ల్చింగ్ చేసే అవకాశం ఉంది. ఈ ప్దతులను ఉపయోగించడం ద్వారా భూమిలోని తేమను సంరక్షించడంతో పాటు కలుపు నివారణ, నేల కోతకు గురికాకుండా కాపాడుకోవచ్చు. ఈ విఆనంలో రసాయన ఎరువులు, సస్యరక్షణకు అయ్యే ఖర్చును 25శానికి పైగా ఆదా చేసుకునే అవకాశం ఉందని రైతులు వెల్లడించారు. మల్చింఎ అనే వ్యవసాయం అలాగే తోట పని సాకేతికతకత అని అర్థం. ఇది సేంద్రీయ లేఆ ఆకర్బణ పదార్థాతల పొరలతో నేల ఉపరితలాన్ని కప్పి ఉంచుతుంది. ఈ రక్షణకవచం నేల తేమను కాపాడటం, కలుపు మొక్కల ఎదుగుదలను అణిచివేయడం, ఉష్ణోగ్రతు నియంత్రించడం, ఏల నిర్మాణాన్ని మెరుగరచడం, అలాగే ఈనేల కోతను తగ్గించడం వంటి అనేక ముఖ్యమైన ప్రయోజనాలు అందిస్తుంది. మల్చింగ్ అనే వ్యవసాయ ఉద్యానవన అను వర్ధనాలకుఅనేక ప్రయోజనాల కారణంగా ప్రపం వ్యాప్తంగా విస్తృతంగా ఆచరించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ మల్చింగ్ విధానానికి ఎక్కువగా ప్లాస్టిక్ పట్టలను ఉపయోగిస్తారు. ఒక కట్ట (400 మీటర్లు) ఖరీదు ఎయ్యి రూపాయల నుంచి నాణ్యత ఆధారంగా రూ.1500లు లేదా రెండే వేల రూపాయల వరకు ఉంటుందని రైతన్నలు చెబుతున్నారు. ఎకరాకు సాగు విస్తీర్ణం ఆధారంగా ఐదు లేదా 6 ప్లాస్టిక్ పట్టలను ఉపయోగిస్తారు. ఇలాంటి వ్యవసాయ విధానంలో మల్చింగ్ పద్దతిని పాటించే రైతులకు ప్రభుత్వం కాస్త వెసులుబాటు కల్పిస్తే బాగుంటుందని సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతోంది. బిందు, తుంపుర సేద్లాల తరహాలో మల్చింగ్ ఉపయోగించే ప్లాస్టిక్ పట్లలకు రాయితీ అందిస్తే ఊరట కలుగుతుందని రైతులు చెబుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం స్పందించాలని రైతులు కోరుతున్నారు.

విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర- మదనపల్లె :-ఎస్ఎఫ్ఐ - యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి ప్రజ్ఞా వికాసం పరీక్ష పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సోమవార మదనపల్లి పట్టణంలోని విజయ భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ సేతు విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సేతు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో నిర్వహించే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ - యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజ్ఞ వికాస్ పరీక్షలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన రెడ్డి సుదీప్, షన్ముఖ ప్రియ, మోచినారెడ్డి, జ్ఞానసాయి, సంజనా ప్రియ లకు బహుమతులు ఇచ్చారు. అదే విధంగా పట్టణంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ స్కూలు నుండి మొదటి మూడు స్థానాలు కైవసం చేసుకున్న విద్యార్థులకు బహుమతులు అందించారు. భవిష్యత్తులో విద్యార్థులందరూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి అనుకున్న లక్ష్యసాధన వైపు ముందుకు వెళ్లాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ సర్వేపల్లి తెలియజేశారు. తల్లిదండ్రు కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని వారు కన్న కలలను సాకారం చేసే దిశగా ఉన్నతమైన చదువులు చదివి మన ఊరికి, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు జయబాబు, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అంగన్వాడీలను

అక్రమ అరెస్టును నిరసిస్తున్నాం

విశాలాంధ్ర - మైదుకూరు : అంగన్వాడి సమస్యల పరిష్కారానికి మార్చి 10న విజయవాడ లో శాంతి యుతంగా తలపెట్టిన మహాధర్నాని భగ్నం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అంగన్వాడీలను అక్రమ అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ మైదుకూరు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చెన్నమ్మ లు ప్రభుత్వ విధానంపై ధ్వజమెత్తారు. ఒకవైపు అధికారులు తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారు. రెండోవైపు పోలీసులతో రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులు చేయడం దానిలో భాగంగానే మైదుకూరు నందు నిన్నటి దినం అంగన్వాడి కార్యకర్తలను అరెస్టు చేయడం ప్రభుత్వ ద్వంద్వ విధానానికి నిదర్శనమని, ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్గొంటే ఉద్యమం ఇంకా తీవ్ర రూపం దాలుస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన కోరికల సాధనలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంగా ధర్నా చేయాలని ఆల్రెడీ పర్మిషన్ పెట్టి ధర్నా పెట్టడం జరిగింది. కానీ ఇలాంటి నిర్బంధ చర్యల్ని ఆపాలని శాంతియుతంగా ధర్నా జరుపుకోవడానికి అవకాశం కల్పించాలని ఇలాంటి దుర్మార్గమైన చర్య వెంటనే ఆపాలని కోరుతున్నామని వారన్నారు. ఇలాంటి దుందుడుకు చర్యలను విరమించుకోకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని వారు హెచ్చరించారు. ధర్నా అనంతరం ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం నాయకులు బి.పిరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. షావలి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ఎస్.కె.రిజ్వానా కౌసర్, నీయాజున్, అన్నపూర్ణ, చంద్రకళ, వెంకటలక్ష్మి, శారదా, చంద్రిక, కృష్ణవేణి, లక్ష్మీదేవి, రంగమ్మ, రజియా, కే. పద్మ, ఈశ్వరమ్మ, జయశ్రీ, లక్ష్మీనారాయణమ్మ, సుమశ్రీ, ప్రవళిక, కవిత, నాగ సుబ్బమ్మ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాశీ మహా పాదయాత్ర పూర్తి

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం మడూరుకు చెందిన ఎంవీ శేషయ్య స్వామి బృందం కాశి మహా పాదయాత్రను పూర్తి చేశారు. వారు 36 రోజుల్లో పులివెందుల నుంచి వారణాసి కి మహా పాదయాత్ర పూర్తి చేశారు. దాదాపు 1675 కిలోమీటర్లు నడిచి ఈ పాదయాత్రని వారు దిగ్విజయంగా పూర్తి చేశారు. ధర్మ రక్షణ ,దేశ రక్షణ, మానవాళి సంరక్షణ, సర్వేజనా సుఖినోభవంతు అన్న నినాదంతో కాశీకి మహా పాదయాత్ర ప్రారంభించిన స్వామి బృందం అనుకున్న గమ్యాన్ని చేరుకున్నారు. పులివెందుల శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి ఒకటో తేదీన ఉదయం కాశీ మహా పాదయాత్ర బృంద

సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం యాత్రకు శ్రీకారం చుట్టారు. పులివెందుల నుంచి కాశీ మహా పాదయాత్ర ప్రారంభించిన ఈ బృందంలో ఎం వి శేషయ్యతో పాటు కసునూరు గ్రామానికి చెందిన శివయ్య గారి సాంబయ్య శివారెడ్డి, ఇరగం రెడ్డి వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. అయితే మధ్యలో వీరికి మరికొందరు పాదచారులు తోడయ్యారు. వారందరూ సంఘీభావంగా కొన్నాళ్లపాటు నడిచారు. కానీ పాదయాత్ర మార్గదర్శకులు ఎంవీ శేషయ్య, శివయ్య గారి సాంబశివారెడ్డిలు ఇరువురే 36 రోజులపాటు నడచి ఈ పాదయాత్రను పూర్తి చేశారు. ఈనెల 8వ తేదీ నాటికి వారు కాశీ మహా క్షేత్రం చేరుకొని కాశీ విశ్వేశ్వరుని సందర్శించి పూజలు నిర్వహించారు. ప్రస్తుతం వారు కాశీలో విశ్వాసం సన్నిధిలో ఉన్నారు .త్వరలో వారందరూ పులివెందులకు రానున్నారు .కాశీ మహా పాదయాత్ర పూర్తి అయిన సందర్భంగా ఎం.వి.శేషయ్య మాట్లాడుతూ ఆ పరమేశ్వరుని కృప వల్ల తాము ఎలాంటి ఆటంకాలు లేకుండా కేవలం 36 రోజుల్లో ఈ పాదయాత్రను పూర్తి చేసేందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

కల్వర్టును ఢీకొన్న కారు - భార్యాభర్తలకు గాయాలు

విశాలాంధ్ర -రామాపురం : కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం, బండపల్లి గ్రామం టోల్ గేటుకు సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు కల్వర్టును ఢీకొనడంతో భార్యాభర్తలు కొండా వనజ. భర్త నాగిరెడ్డిలకు గాయలైనట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి పట్టానికి చెందిన వనిజ భర్త నాగిరెడ్డిలో కడప నుంచికారులో రాయచోటికి వస్తుండగా మార్గమధ్యకి రాగానే బండపల్లి టోల్గేట్ వద్దకు రాగానే కారు అతివేగంగా వచ్చి కలవర్టు ఢీకొని కాలువలో బోల్తా పడింది. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తం 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వివాహితపై గ్యాంగ్ రేప్ కేసులో నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర- మదనపల్లె : వివాహితపై గ్యాంగ్ రేప్ కేసులో నిందితులను సోమవారం రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ సత్యనారాయణ కథనం మేరకు.. నిమ్మనపల్లి మండలం, తవళం పంచాయతీ నాయనవారిపల్లికి చెందిన ఓ వివాహిత గత నెల 27వ తేదీన పాలు పోయడానికి వెళుతుండగా, సమీప గ్రామం నల్లమోళ్లపల్లెకు చెందిన నాగేంద్ర, సురేంద్ర అనే ఇద్దరు వ్యక్తులు వ్యక్తులు ఆమెను వెంబడించారన్నారు. కాపు కాచి, మార్గమధ్యంలో అటకాయించి చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి నోటిలో గుడ్డలు కుక్కి అరవకుండా చేసి, ఒకరి తర్వాత ఒకరు ఆ వివాహితపై అత్యాచారం చేశారని వివరించారు. ఈ విషయం ఎవరికైనా చెబితే నీ భర్తను చంపేస్తామని వివాహితను బెదిరించడంతోఆమె ఐదు రోజులపాటు ఎవరికి చెప్పకుండా మనసులోని కుమిలిపోయిందన్నారు. ఆవేదన తట్టుకోలేక ఈనెల 7వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిమ్మనపల్లి పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి గ్యాంగ్ రేప్ కేసులో నిందితులైన నాగేంద్ర, సురేంద్ర లను అరెస్టు చేసినట్లు తెలిపారు. సాంకేతిక సాక్షాధారాలతో కోర్టులో హాజరు పర్చగా కోర్టు నిందితులకు రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

జనసేనలో నడిపించే నాయకుడే.. పవన్ కళ్యాణ్

చలో పిఠాపురం పోస్టర్లు ఆవిష్కరించిన అతికారి కృష్ణ

విశాలాంధ్ర -రాజంపేట: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పార్టీ జనసేన పార్టీ అని రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ అన్నారు. సోమవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని మన్నూరు సమీపంలో ఉన్నటువంటి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త అతికారి దినేష్ అధ్యక్షతన నియోజకవర్గ జన సైనికులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో జనసేన పార్టీ ప్రత్యేక పాత్ర పోషిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాల నిరుపేదలకు భరోసాను కల్పించాలని లక్ష్యంతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. 11 సంవత్సరాలలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న పార్టీ జనసేన పార్టీ అన్నారు. ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంతకముందు జనసేన పార్టీ లక్ష్యాన్ని జన సైనికులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగానే జన సైనికుల సమక్షంలో చలో పిఠాపురం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, సుండుపల్లి మండల నాయకురాలు రెడ్డి రాణి, భువనగిరి పల్లి నరసింహ, రామా శ్రీనివాసులు, కొరముట్ల హరి, కొట్టే శ్రీహరి, గోపికృష్ణ, కోలాటం హరి, లక్ష్మీ నరసయ్య, అబి గారి గోపాల్, నందలూరు వాసు తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు:సిపిఐ

విశాలాంధ్ర -బద్వేలు : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన 42 రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన వాగ్దానాలను అమలు చేయాలని నేడు విజయవాడలో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు ,నిర్బంధాల ద్వారా తీసుకున్న చర్యలను నిరసిస్తూ సోమవారం రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో చంద్రమోహన్ కువినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు గౌరవ అధ్యక్షురాలు కె. సుభాషినిలు సంయుక్తంగా మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం నేడు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు నిర్బంధాల ద్వారా అణచివేయాలనుకోవడం దుర్మార్గకరమైన చర్య అని, శాంతి యుతంగా విజయవాడకు వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలలో అరెస్టులు చేయడం అనైతిక చర్యఅని, అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రానున్న కాలంలో మరో దీర్ఘకాలిక పోరాటానికి సన్నద్ధం కావాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఇరుపోతు ఓబులేసు, పట్టణ నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్, రూరల్ నాయకులు ముడమాల ఓబుల్ రెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఆర్.హుస్సేనమ్మ, ప్రాజెక్టు నాయకురాళ్లు కళావతి, జయప్రద, రత్నమ్మ, కె.వి. సుభాషిని, విజయమ్మ, వాణి, సరోజ, వసంతమ్మ,లక్ష్మీ నరసమ్మ, శారదా, సుబ్బమ్మ, అనురాధ, సులోచన, లక్షుమ్మ, భారతి, సుధ, ప్రభావతి, సీయోను కుమారి, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సహజ సిద్ద పద్దతుల ద్వారా పండించిన

కూరగాయలను మాత్రమే తినాలి

విశాలాంధ్ర - ముద్దనూరు : స్థానిక ప్రాథమిక ఆసుపత్రిలో గర్భవతి ,బాలింత మహిళలు సహజ సిద్ధ పద్దతుల ద్వారా పండించిన కూరగాయలను మాత్రమే తినాలని డాక్టర్ డి నాగార్జున,ఏ.ఓ.మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. పకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతి నెల 9 వ తేదీన ఆసుపత్రిలో కూరగాయలు కొనుగోలుకు అందుబాటులో ఉంటాయని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గర్భంలో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా ఉండాలి అంటే మంచి ఆహారం తీసుకోవాలని,పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరమైన కూరగాయలు తిని ఆరోగ్యవంతంగా ,దృఢంగా, ఉండేవిధంగా ప్రతి తల్లి ఆచరించాలి అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన ,రసాయన రహిత పద్ధతుల ద్వారా పండించిన ఉత్పత్తులు ను ప్రజలకు,అందిచాలన్నదే తమ ఆలోచన అన్నారు.ఇందులో భాగంగా నే ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గర్భవతి అయిన మహిళలకు,బాలింత మహిళలకు కూరగాయలను కొనుగోలు చేయుటకు అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యమ్.పి.హెచ్.ఈ.ఓ. శ్రీనివాసరెడ్డి, సూపర్ వైజర్ శోభ రాణి గ్రామాల పకృతి వ్యవసాయ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - మైదుకూరు : వేసవి కాలం ప్రారంభై ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదచారులు, పట్టణ ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు మైదుకూరు పట్టణం లోని ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో కీర్తిశేషులు రాజాల యల్లయ్య మరియు వారి కుమారుడు రాజాల యల్లయ్య జ్ఞాపకార్థంతో నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం సోమవారం మైదుకూరు టిడిపి యువ నాయకులు మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఏ పీ రవీంద్ర ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని సామాన్య ప్రజలకు, పాదచారులకు, అందరి దాహార్తిని తీర్చేందుకు ఈ 3 వ చలివేంద్రం ఏర్పాటు చేసిన నేస్తం సేవా సంస్థ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో నేస్తం సేవా సంస్థ సభ్యులు కొండారెడ్డి, విక్రమ్, ఆదినారాయణ రెడ్డి,సుబ్బారావు, సుబ్బరామిరెడ్డి, సుబ్బారాయుడు, చిరంజీవి, పాల్గొన్నారు.

ఎస్సారైటీలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామర్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి(హెచ్ఓడి హెచ్అండ్ఎస్) ఆధ్వర్యంలో పట్టణంలోని ఓబుళరెడ్డిచే నిర్వహించబడుతున్న సురక్ష బ్లడ్ బ్యాంక్ వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణదానం చేసినట్లే అని అన్నారు. ప్రోగ్రామింగ్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ బిటెక్ మరియు ఎంబీఏ విధ్యార్థిని, విధ్యార్థులు 110మంది రక్తదానం చేసినట్లు తెలుపుతూ అన్ని దానాలకన్నా అన్నదానం, రక్తదానం గొప్పదని, అన్నదానము కడుపు నింపితే రక్తదానం ప్రాణాలు నిలబెడుతుందని అన్నారు. డాక్టర్ అన్వర్ మాట్లాడుతూ 18సంవత్సరాల నుండి 60సంవత్సరాల లోపు ఆరోగ్యవంతురాలైన వారు పురుషులైతే మూడు నెలలకు ఒకసారి, స్త్రీలు అయితే నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అని అన్నారు. ఈ సంధర్బంగా చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడీలు రక్తదానం చేసిన విధ్యార్థిని, విధ్యార్థులకు అభినందించారు.

మద్దిలేటిని పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర-కడప రూరల్ : మోకాలికి ఫ్రాక్చర్ అయి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఉద్దే మద్దిలేటిని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసీ.బాదుల్లా, నగర అధ్యక్షులు సుబ్బరాయుడు సోమవారం పరామర్శించారు.

గడువు పొడిగింపు

విశాలాంధ్ర-కడప : ప్రాంతీయ సంచాలకులు వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం కడప జోన్-4 పరిధిలోని స్టాఫ్ నర్స్ ఉద్యోగములకు సంబంధించి (నోటిఫికేషన్ నంబర్ 01/2025) ఫైనల్ మెరిట్ జాబితాపై అభ్యర్థనలను స్వీకరించుటకు గడువు 13వతేది (గురువారం) సాయంత్రం 5:30 పిఎంగా నిర్దేశించారు. అభ్యర్థులు ఈ విషయమును గమనించాలని ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామగిడ్డయ్య పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

పోలీసు స్టేషన్‌కు చేరిన పది ప్రశ్న పత్రాలు

విశాలాంధ్ర-నందలూరు : ఈ నెల 17 వ తేది నుండి 31 వ తేది వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సెట్ 1 ప్రశ్న పత్రాలు సోమవారం నందలూరు పోలీసు స్టేషన్ కు చేరడంతో సంబంధిత అధికారులు వాటిని సరిచూసుకుని భద్రపరచినట్లు రూట్ ఆఫీసర్లు రఘునాథ రాజు, అనంతకృష్ణ, కస్టోడియన్లు షేక్ రౌఫ్ బాష, దండు సుబ్బారెడ్డి తెలిపారు. మంగళవారం సెట్ 2 ప్రశ్నపత్రాలు వస్తాయని కావున నందలూరు మండలంలోని 5 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటు అధికారులు పోలీసు స్టేషన్ దగ్గరకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్లు ఎం.శివరామ్, ప్రసాద్, సుచరిత, మాధవీలత, కె.బబిత, డిపార్ట్ మెంటు అధికారులు వెంకటయ్య, హరినాథ్, స్వర్ణలత, శివ ప్రసాద్ గౌడ్, నాన్ టీచింగ్ సిబ్బంది నాగార్జున,ముస్తాక్ బాష, జాకీర్ హుస్సేన్, స్టేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మద్దతుగా వైసిపి పోరుబాట :మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈ నెల 12 న పేద విద్యార్థులకు మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట చేపడుతున్నట్లు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి యువత పోరుబాటకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా పేద విద్యార్థులపై ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు చంద్రబాబు ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కేశారని విమర్శించారు. 12వ తారీఖున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గంలోని ప్రతి పంచాయితీలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వైయస్ అన్వర్ భాష, ముద్దలూరు సుబ్బరామరాజు, తల్లెం భరత్ కుమార్ రెడ్డి, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సిహెచ్ రమేష్ బాబు,గునిశెట్టి రమేష్ బాబు, వై శివప్రసాద్ రెడ్డి, ఆనాల చంగల్ రెడ్డి, దాడిశెట్టి సిద్దూ, నంద బాల, షేక్ అబ్దుల్ సలాం, దామర్ల శిద్దయ్య, కొర్లకుంట శంకర, సింగమాల వినోద్ కన్నా, కొప్పల శంకరయ్య, శైలజ, ఇసుకపాటి లక్ష్మీనారాయణమ్మ, గౌసియా, వైయస్ కరీముల్లా, బండి రమణ, తిప్పన నాగభూషణం, దామర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

పదో తరగతి గ్రాడ్యుయేషన్ లో ఇరిగేషన్ ఎస్ఈ విటల్ ప్రసాద్

విశాలాంధ్ర- మదనపల్లె : పదో తరగతి పరీక్షలను విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి ఏకాగ్రతతో రాయడం వల్ల ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ఇరిగేషన్ ఎస్ఈ విటల్ ప్రసాద్ అన్నారు. సోమవారం మదనపల్లె పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ సేతు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన పదవ తరగతి గ్రాడ్యుయేషన్, ఫేర్వెల్ కార్యక్రమానికి ఇరిగేషన్ ఎస్ఈ విటల్ ప్రసాద్, డిఈఈ ప్రతాప్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పదో విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు ఫేర్వెల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ విటల్ ప్రసాద్ మాట్లాడుతూ ఏడాది పాటు చదివిన విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలని, తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలను క్షుణ్ణంగా చదివి పరీక్షలు రాయాలన్నారు. ముఖ్యంగా టీవీలకు, సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవలన్నారు. ప్రశ్నా పత్రాన్ని క్షుణ్ణంగా చదివి సరైన సమాధానాలను రాయడం వల్ల మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చునన్నారు. అనంతరం మోటివేషన్ స్పీకర్ రామ్మూర్తి మాట్లాడుతూ ముందుగా మానసికంగా, ప్రశాంతంగా ఉండాలన్నారు. డాక్టర్ సేతు మాట్లాడుతూ విజయభారతి పాఠశాల ప్రతి ఏడాది పదో తరగతి ఉత్తీర్ణతలో మదనపల్లిలోనే ప్రథమ స్థానంలో నిలుస్తోందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యా బుద్ధులు నేర్పించడంతో ప్రతి ఒక్కరూ మంచి మార్కులు సాధిస్తున్నారని, ఈ ఏడాది కూడా మన పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రథమ స్థానంలో నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, అజ్మతుల్లా ఖాన్ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు:ఈ నెల 14 వ తేదీన శుక్రవారం జనసేనపార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురం లో జరిగే 12 వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కూటమి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం తిరుపతి రోడ్డులోని సిద్దేశ్వర సినిమా థియేటర్ పక్కన కళ్యాణ్ మండపంలో జనసేనపార్టీ అధ్వర్యంలో జరిగిన జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు,యువకుల, వీర మహిళల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకుపోయి బస్సు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి మాట్లాడుతూ జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు బస్సుల్లో, కార్లలో వెళ్లే వారి భద్రత కోసం అయా మండలాల జనసేనపార్టీ ముఖ్య లీడర్లు సభ పూర్తి అయిన తరువాత కార్యకర్తలను ఇంటి వద్దకు చేర్చే వరకు క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు ఉన్న వారు భాధ్యత తీసుకోవాలన్నారు.ఎ మండలాల నుంచి ఎంత మంది వస్తున్నారో పేర్లతో సహా లిస్టు ఇవ్వాలన్నారు. నియోజకవర్గం నుంచి అనుకున్న టార్గెట్ పూర్తి చేయాలన్నారు. రాజకీయాలలో వందశాతం స్ట్రైక్ రేట్ సాధించి రికార్డు సృష్టించినట్లే ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.జనసేనపార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంఛార్జి అతికారి కృష్ణ మాట్లాడుతూ జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు జనసైనికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి రైల్వేకోడూరు నియోజకవర్గ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేనపార్టీ నాయకులు పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, కారుమంచి సంయుక్త, ముద్దపోలు రామసుబ్బయ్య, ముత్యాల కిషోర్ కుమార్,ఎద్దల అనంతరాయులు, నగిరిపాటి మహేష్,కనుపర్తి శంకరయ్య, వీరేంద్ర, ఉత్తరాది శివకుమార్, ముద్దపోలు సభాపతి,మర్రి రెడ్డెయ్య,నాగోలు అమర్ నాథ్ మరియు 5 మండలాలు నుంచి జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రేపు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో యువత పోరు

గోడపత్రికలను ఆవిష్కరించిన ఇంఛార్జి నిస్సార్ అహ్మద్

విశాలాంధ్ర-మదనపల్లె : విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటమాడుతోందని వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహ్మద్ ఆరోపించారు. స్థానిక వైయస్ఆర్సీపీ కార్యాలయంలో యువత పోరు కార్యక్రమ గోడ పత్రికలను పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ విద్యార్థుల మరియు నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి, చంద్రబాబు సర్కారుపై మార్చి 12 బుధవారం నిరసన గళాన్ని తెలుపుతూ, సబ్ కలెక్టర్ కార్యాల యంలో వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, ఈశ్వర్ నాయక్, నరి బాబాయ్, మహిళా నాయ కురాలు బీరంగి రేవతి, శారదా రెడ్డి, మేరీ, నాయకులు గువ్వల నాగరాజు రెడ్డి, వి.ఎస్.రెడ్డి, చంద్ర మౌలి, అశోక్ రాయల్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, మహేష్ బాబు, రాజేష్, హబీబ్, నూర్, హబీబ్, చరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దప్పేపల్లెలో మహాభారతం-ఘనంగా ద్రౌపతి కళ్యాణం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ప్రతి ఏటా వేసవిలో కోనంపేట, దప్పేపల్లె గ్రామాలల్లో పురాణ ఇతిహాసాలైన మహాభారతం, రామాయణం మరచి పోకూడదని పగలు రాత్రులు మహాభారతంలోని కొన్ని ఘట్టాలను నాట్యం, హరికథా రూపంలో ప్రజలకు వివరిస్తారు. సోమవారం రెండు గ్రామాలల్లో మహాభారత యజ్ఞంలో ద్రౌపతి కళ్యాణోత్సవం చాలా ఘనంగా నిర్వహించారు. (కిట్టు) క్రిష్ణమోహన్రెడ్డి, పీరయ్య, దంపతులు ద్రౌపతి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. రెండు గ్రామాలల్లో పగలు పాండవ రాజ్యానుయాగ, రాత్రి చిత్రాంగధర విలాసం జూదం నిర్వహించారు. వందల సంఖ్యలో ప్రజలు పాల్గొని మహా భారతాన్ని తిలకించారు. ప్రతి రోజు అపూరూమన ఘట్టాలను వివరిస్తున్నారు. వందల సంఖ్యలో ప్రజలు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో మహాభారత కార్య నిర్వాహకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

15న శ్రీరామచంద్ర ధ్వజ ప్రతిష్ట

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల గొల్లపల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించిన రామాలయంలో ఈనెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 13వ తేదీన గోపూజ, మహాగణపతి పూజ, యంత్రాభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం అనంతరం తీర్థ ప్రసాద వినియోగం.14వ తేదీ ఉదయం ఆరు గంటలకు ఆవాహిత పూజలు, యంత్రాభిషేకాలు, ఉదయం తొమ్మిది 9:30 నిమిష ములకు గ్రామోత్సవం, సూక్త వాహనములు, అరుణ హోమం, మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం ప్రత్యేక పూజలు, 15వ తేదీ శనివారం బహుళ తదియల సందర్భంగా ఉదయం 7:45 నిమిషాల నుండి 8:45 నిమిషములలో కలశ ప్రతిష్టలు, విగ్రహ ప్రతిష్టలు, మంత్ర హోమాలు, 11:40 నిమిషములకు ధ్వజ ప్రతిష్ట, 12 గంటలకు శాంతి కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ నిర్వహణ తెలిపారు. భక్తాదులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు సహకరించాలి

విశాలాంధ్ర- కలికిరి : మండల కేంద్రంలో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఎంపీడీవో భానుమూర్తి రావు, ఈఓపిఆర్డి మహమ్మద్ రియాజుద్దీన్ లు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో గ్రామపంచాయతీలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి మంగళ, బుధ, శనివారాలలో గ్రామపంచాయతీలో పని చేస్తున్నటువంటి గ్రీన్ అంబాసిడర్ కార్మికుల ద్వారా తడి చెత్త పొడి చెత్తను గ్రామాలలో సేకరించడానికి సేకరించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు అన్నారు, అందులో భాగంగా కలికిరి మరికుంటపల్లి మేడికుర్తి మహల్ గ్రామపంచాయతీలలో గ్రీన్ అంబాసిడర్ కార్మికులు ఆయా గ్రామాలకు వస్తారని ఆయా గ్రామాలలో ఉన్న ప్రజలు వారి ఇండ్ల వద్ద ఉన్న తడి పొడి చెత్తను గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు అందజేయాలని తెలిపారు. అదేవిధంగా కలకడ బాటవారిపల్లి బాలయ్య గారి పల్లి నవాజ్ పేట దొడ్డపల్లి గ్రామాలలో కూడా గ్రీన్ అంబాసిడర్ కార్మికులు రావడం జరుగుతున్నదని ఆయా గ్రామ ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వారికి అందజేసి గ్రీన్ అమ్మాయిని సర్ కార్మికులకు సహకరించాలని వారు తెలిపారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం రాజంపేట పార్ల మెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రాజంపేట మండలం తాళ్లపాక చెరువు నుండి రైతులకు కావలసిన నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీరందించేందుకు ఇప్పటికే అనేక కాలవలను ఆధునికరించామని, చెరువుల ద్వారా రైతులకు కావాల్సిన సాగునీటిని అందించేందుకు భారీగా ఖర్చు చేస్తున్నామన్నారు.అదే విధంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు సుభిక్షంగా ఉన్నప్పుడే ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉంటుందని ,రైతును రాజుగా చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన చమర్తి జగన్ మోహన్ రాజుని స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వర్ నాయుడు, తాళ్లపాక సీనియర్ నాయకులు జవ్వాజి అదృష్ట దేవుడు,జవ్వాజి మోహన్,లక్ష్మీ నరసయ్య, రామ గోవిందరాజు,వెంకటరాజు, నారాయణ,మాజీ మండలాధ్యక్షులు బాపనయ్య నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,తేజాల ఆనంద్ గ్రామ ప్రజలు ప్రత్యేకతను పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ స్థాపనకు వినతిపత్రం

విశాలాంధ్ర -యర్రగుంట్ల : జమ్మలమడుగు నియోజకవర్గం ఎర్రగుంట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కూడలిలో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించాలని కోరుతూ జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ ఆదేశాల మేరకు జనసేన సీనియర్ నాయకుడు వై.ప్రసాద్ మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు జై భీమ్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

పెసర పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

విశాలాంధ్ర- బద్వేలు : బద్వేల్ మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో సోమవారం అగ్రికల్చర్ ఏడి నాగరాజుసాగు చేసిన పెసర పంటను పరిశీలించి బూడిద తెగులు, ఆకు మచ్చ తెగులు ఉధృతి గమనించి నివారణకు హెక్సా కొనజోల్ అనే తెగులు మందును లీటర్ నీటికి 2 మిల్లీ లీటర్లు చొప్పున కలిపి పిచికారి చేయాలి అని సూచించడం జరిగింది. వరి కోత అనంతరం వేసవిలో పెసర మినుము సాగును చేపట్టాల్సిందిగా సూచించడం జరిగింది. 365 రోజుల పంటల సాగు ప్రాధాన్యతను తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు కోడూరు సందీప్, అనకర్ల పవన్ కుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బత్తల నరసింహులు,రైతులు గోపిరెడ్డి,బీరం పెంచల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్‌లో శిక్షణ, కుట్టు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శివశంకర్ తెలిపారు. మహిళల పక్షపాతి మహిళా ఆర్థిక స్వాలంబన లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో బిసి, ఈడబ్ల్యూఎస్ , కాపు కమ్యూనిటీకి చెందిన 18 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలకు 45, 60, 90 మూడు రకాలుగా రోజులు శిక్షణ ఉంటుందని ఆపై ఒకరోజు పరీక్ష ఉంటుందని ఆసక్తి ఉన్న మహిళలు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఫోన్ నెంబర్ తో ఓబి ఎం ఎం ఎస్ పద్ధతిలో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మిగతా సమాచారం కోసం మీ గ్రామ పరిధిలో సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని, ఆయన తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన తర్వాత కుట్టు మిషన్లు అందజేస్తారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నందలూరులో రైల్వే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి

రాజ్యసభలో రైల్వే మంత్రిని ప్రశ్నించిన మేడ రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-నందలూరు : నందలూరు రైల్వే కేంద్రంలో ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథరెడ్డి సోమవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన ఢిల్లీలోని రాజ్యసభలో మాట్లాడుతూ నందలూరులో రైల్వే శాఖకు సంబంధించి, లోకో షెడ్‌తో ముఖ్యమైన ఇంటర్‌ఛేంజ్ జంక్షన్‌గా పనిచేసిన వందల ఎకరాల ఖాళీ భూమిని సముచితమైన రీతిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతోపాటు చెయ్యేరుకు సంబం ధించిన స్వచ్ఛ మైన నీటితోపాటు పలు రకాల మౌలిక వసతులు ఉన్నాయని తెలియ జేశారు. రైళ్లు, స్టేషన్‌లలో పరిశు భ్రత, ఆహార నాణ్యత, పరిశుభ్రత గురించి ప్రయా ణికుల ఫిర్యాదులు చాలా వరకు పెరిగాయి అని, సాధారణ ప్రజలను పరిగణనలోకి తీసుకోవాలి అని అన్నారు. ప్రీమియం రైళ్లతో సహా ప్రతి రైలుకు ఆమ్ జనతా కోసం కనీసం 5 ప్రత్యేక సాధారణ కోచ్‌లు ఉండాలి అని తెలియజేశారు.

సౌకర్యవంతంగా 'శ్రీ వాసవీ' కల్యాణ మండపం

టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మెయిన్ బజారులో గల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి (రామాలయం) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీవాసవీ కల్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధుల పిలుపు మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపేష్ కల్యాణ మండపంలో కలియతిరిగి నూతన నిర్మాణాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలకు వీలుగా అధునాతన సదుపాయాలతో నిర్మించడం అభినందనీయమన్నారు. ఇక్కడి ఆర్యవైశ్యులు సమిష్టి కృషితో కల్యాణ మండపం ఆధునికంగా అన్ని హంగులతో నిర్మించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎర్రగుంట్ల ఆర్యవైశ్యులు సౌమ్యులని, మృదుస్వభావులని కొనియాడారు. భూపేష్‌నుసంఘం ప్రతినిధులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు భూపేష్ శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భూపేష్ స్థానిక నడి ఊరిలో నూతనంగా నిర్మితమైన శ్రీ అంకమ్మతల్లి (పార్వతీమాత) ఆలయాన్ని కూడా సందర్శించి అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. కాగా భూపేష్ వెంట పలువురు కూటమి శ్రేణులు ఉన్నారు.

గృహప్రవేశంలో ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం లోని మంగళంపల్లి గ్రామంలో సర్పంచ్ కాకర్ల శివయ్యనాయుడు దంపతుల ఆహ్వానం మేరకు సోమవారం ఉదయం కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి గృహ ప్రవేశంలో పాల్గొని హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. గృహ ప్రవేశానికి ముఖ్య అతిథులుగా హాజరయిన ముక్కా వరలక్ష్మికి, సింగమాల రఘునాథరెడ్డికి, బత్తిన వేణుగోపాల్ రెడ్డికి, సింగమాల మహేంద్ర రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి ఘటనలో అక్రమ కేసులు ఎత్తివేయాలి

మదనపల్లెలో వి.హెచ్.పి నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-మదనపల్లె :రాయచోటి ఘటనలో హిందువులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని విశ్వ హిందూ పరిషత్ సభ్యులు డిమాండ్ చేశారు.అన్నమయ్య జిల్లా, రాయచోటిలో వీరభద్రస్వామి పార్వేట ఉత్సవంలో భాగంగా హిందువులపై ముస్లింలు చేసిన దాడిని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండించింది. ఇందులో భాగంగా సోమవారం మదనపల్లె పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చిత్తూరు బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా వి.హెచ్.పి నాయకులు బండి బాలాజీ, రామ్మోహన్, బిజెపి నాయకులు ఆకుల కృష్ణమూర్తి, వరదారెడ్డి నారదరెడ్డి, భగవాన్, బండి ఆనంద్, బర్నేపల్లి రవికుమార్, పులి నరేంద్ర రెడ్డి, తరిగొండ వెంకటరమణారెడ్డి, పులి శ్రీనివాసులు, కోసూరి భవాని తదితరులు మాట్లాడుతూ 2025 మార్చి 4న రాయచోటిలో జరిగిన వీరభద్ర స్వామి ఆలయ పార్వేటి ఉత్సవం సందర్భంగా భక్తులు ఊరేగింపు చేస్తుండగా ముస్లింలు హిందువులపై దాడి చేశారన్నారు. అదుపు చేయడంలో పోలీస్ శాఖ ఘోరంగా విఫలమైందని, పక్షపాత ధోరణితో హిందువులపైనే అమానుషంగా లాఠీఛార్జి చేసి, గాయపరిచారని మండిపడింది. హిందువులు, వి.హెచ్.పి నాయకుల పైన కేసులో నమోదు చేయడం విడ్డూరమన్నారు. సున్నితమైన అంశాల విషయంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించాలని, ఇటువంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే కేసులు ఎత్తివేయాలని సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,డీఎస్పీ కొండయ్య నాయుడు లకు వినతిపత్రం అందజేశారు. దీనిపై సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకుని హిందువులపై కేసులను ఎత్తివేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

విద్యుత్ ఏఈ గా లక్ష్మయ్య బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-గాలివీడు: మండల విద్యుత్ శాఖ ఏఈగా లక్ష్మయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు మునుపు విధులు నిర్వహించిన నరేంద్రరెడ్డి బదిలీపై వెళ్లిన తరువాత గాలివీడు మండల ఏఈ స్థానం ఖాళీగా ఉండటంతో రైతులు,వినియోగదారులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి తరుణంలో నూతన ఏఈ ని నియమిం చడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా పలువురు సిబ్బంది ఆయనను దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తానని తెలిపారు.గ్రామాల్లో ఎక్కడైనా చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సామరస్యంగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక బ్రాహ్మణవీధిలో కొలువైవున్న శ్రీ వేంకటేశ్వర స్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ,అభిషేకాలు,విశేష పూజలు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలను వితరణ గావించారు.సాయంకాలం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను వివిధ రకాల పుష్పాలు,అరటి బోదెలతో అలంకరించిన ట్రాక్టర్ పై పెద్దూరు నుండి బస్టాండ్,హైస్కూల్,గేటు నాలుగురోడ్ల కూడలి వరకు గ్రామోత్సవం నిర్వహించారు.

వేసవి కాలంలో చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరం

జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవా సమితి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలక తాగునీరు అందుబాటులో పెట్ట డమే ధ్యేయంగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎన్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ అనారు. కడప స్థానిక ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆలంబనలో భాగంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో ఆనం దంగా ఉందని తెలిపారు. నీరు మన ప్రాణాధారం దానిని దుర్వినియోగం చేసుకోకుండా ఉపయోగించుకోవాలని మరియు ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల ఈ వేసవికాలంలో ఎంతోమందికి దాహం తీర్చిన వాళ్ళమవుతామని ఆర్కే డిఫెన్స్ వ్యవస్థాపకుడు తాటి గంగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ అయినా కాశి, సుమంత్, చరణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు వైద్య పరీక్షలు, పండ్లు పంపిణీ

డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎంఎస్ యంఏ కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య సేవలను పరీక్షలు చేపట్టి గర్భవతులకు పండ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు పోషకాహారంలో భాగంగా పండ్లు వైద్యాధికారి డిప్యూటీ, మల్లేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులకు ప్రత్యేకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య సేవలను పరీక్షలు చేసి వారికి తగిన మందులను ఆహార భద్రతలో భాగంగా మంచి పదార్థాలు జనాలని ఆకుకూరలు వంటి వాడి గర్భవతులు తమ పోషకాహారం ద్వారా బిడ్డలకు జన్మని ఇవ్వాలని ప్రతినెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు తప్పనిసరి చేయించుకొని బిడ్డకు ఎలాంటి వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అదే విధంగా చూడాలని సిబ్బంది కూడా సూచించారు. ప్రతి నెల ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు గర్భవతులను బాలింతలను వైద్య పరీక్షలను చేయించుకున్న విధంగా చూడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి సంపత్ కుమార్, సి హెచ్ ఓ, సాంబశివరెడ్డి సూపర్వైజర్, పుష్పరాజ్ రమణమ్మ హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను తిరిగి ప్రారంభించాలి :డీహెచ్‌పీఎస్

విశాలాంధ్ర-కడప రూరల్ : నేడు కడప కలెక్టరేట్లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కె.మునెయ్య సిపిఐ నాయకుడు మనోహర్ బాబు రమణ తదితరులు కలిసి కొండాపురం మరియు తాళ్ల పొద్దుటూరు ఏరియాలో మూతపడిన ఎస్సీ బాలుర హాస్టల్లో పునః ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. 2016 వ సంవత్సరంలో గత టిడిపి ప్రభుత్వం అనేక కారణాలతో జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో మూత వేయడం జరిగింది. అప్పటి మంత్రి రావెల కిషోర్ బాబు గారు మూత వేయించారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దళిత సంక్షేమ పథకాలను రద్దుచేసి అలాగే సంక్షేమ హాస్టల్లో ప్రారంభించలేదు. పులివెందుల నుండి జమ్మలమడుగు మధ్య కొండాపురం తదితర ఏరియాలలో చుట్టూ దాదాపు 50 కిలోమీటర్ల పైన ఒక సంక్షేమ హాస్టల్ లేక పేదలైన దళితులకు బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున సంక్షేమ హాస్టల్లో నా ప్రారంభించాలి లేదా ఒకటి నుండి పదవ తరగతి వరకు రెసిడెన్షియల్ పాఠశాలలన్న ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి విన్నవించడం జరిగింది.

మసీదుల వద్ద పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కమలాపురం పట్టణ పరిధిలో గల మసీదుల వద్ద పారిశు ధ్యంపై ప్రత్యేక శ్రద్ద తీసుకున్నట్లు మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. అన్ని మసీదులు ప్రతిరోజు శానిటేషన్ సిబ్బందిచే శుభ్రం చేయించి బ్లీచింగ్, స్ప్రేయింగ్, ఫాగింగ్ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సోమవారం కమీషనర్ జగన్నాథ్ పలు మసీదులను సందర్శించి మతపెద్దలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలనరసింహులు కూడా పాల్గొన్నారు.

అంగన్వాడీలను నిర్బంధించడం దుర్మార్గం :సిపిఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్ల సమస్యల పైన పాలక ప్రభుత్వాలు నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా నేడు విజయవాడలో కార్మిక సంఘాల నేతృత్వంలో తలపెట్టిన మహా ధర్నాకు వెళు తున్న అంగన్వాడీ వర్కర్లను హెల్పర్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధించి ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని దీన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం నాడు స్థానిక కమలాపురం విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారుతున్న అంగన్వాడీల ఈతి బాధలు మారడం లేదని గ్రామీణ ప్రాంతాల్లో పేద మహిళలకు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద మధ్యతరగతి కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న సేవలందిస్తున్న అంగన్వాడీలు పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి సరికాదన్నారు. తక్షణం అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేయాలని ఆ వైపున అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని లేనిపక్షంలో మరింత ఆందోళన ఉద్ధృతం చేయాల్సి వస్తుందని గతంలో చంద్రబాబుకు అంగన్వాడీల ఉద్యమం కొత్తేమీ కాదని గతంలో అనుభవాలు ఉన్నాయని వాటిని మరో మారు గుర్తు చేసి నష్టపోకుండా చూడాలని వారన్నారు.

యువత పోరును జయప్రదం చేద్దాం

మాజీ ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాట య్యాక నిరుద్యోగ యువతనే కాకుండా విద్యార్థులను సైతం దగా చేస్తున్న నేపథ్యంలో వారికి అండగా నిలిచేందుకు వీలుగా వైసీపీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రమైన కడపలో జరపతలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఆయన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో తెలంగాణా కన్నా వెనుకబడిన మన రాష్ట్రానికి చెందిన నిరుద్యోగ యువత తమ మేధస్సును ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల్లో వినియోగించాల్సి వస్తోందని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రాష్ట్రంలో పరిస్థితులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తరహాలో ఉందన్నారు. నిరుద్యోగ భృతి, విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్‌మెంట్ అగమ్య గోచరంగా మారిందని ఎద్దేవా చేశారు. అనంతరం సుధీర్‌రెడ్డి శ్రీ కన్యకా పరమే శ్వరి మాత (రామాలయం) ఆలయాన్ని సందర్శిం చారు. అక్కడ నూతనంగా నిర్మితమైన శ్రీ వాసవీ కల్యాణ మండప ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోస్టర్‌ల ఆవిష్కరణ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు జయరామకృష్ణారెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ షాహీద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూమిరెడ్డి దివాకర్‌రెడ్డితో పాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

10 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి:ఎంఈవో

విశాలాంధ్ర - సుండుపల్లె : ఈనెల 17న జరగబోవు 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులు 510 మంది ఉండగా రెండు సెంటర్లు, సుండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,గుట్టకింద రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కేటాయించినట్లు తెలిపారు పరీక్ష కేంద్రాలలో విద్యా ర్థులకు గదిలో లైట్లు ఫ్యాన్లు ఫర్నిచర్ అన్ని వసతులను పూర్తి చేసినట్లు తెలిపారు. సోమవారం అమరావతి నుండి వచ్చిన పదవ తరగతి పరీక్షా పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్లు పరీక్షల నిర్వహణ అధికారి,రూట్ ఆఫీసర్ వెంకటేష్ నాయక్, అడిషనల్ రూట్ ఆఫీసర్, వీరబల్లి మండల విద్యాశాఖ అధికారి కృష్ణ య్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న,విజయ్ కుమార్ నాయక్, పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: హిందువులపై తప్పుడు కేసులు నమోదు చేసిన సీఐ, ఎస్సై లపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ విహెచ్పి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రాజంపేటలో నిరసన తెలిపి, అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఏవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా విహెచ్పి నాయకులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, పెంచల్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాయచోటిలో వీరభద్ర స్వామి ఫార్వేట ఉత్సవంలో ఈ నెల నాలుగో తేదీన జరిగిన సంఘటనకు నిరసనగా విహెచ్పి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాజంపేటలో నిరసన ర్యాలీ చేయడానికి కూడా పోలీసుల అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. అనాదిగా కొన్నివేల సంవత్సరాల నుంచి జరుగుతున్న ఉత్సవం పైన అక్కడ ఉన్న ఒక వర్గం వారు అడ్డుకోవడం దానికి పోలీసులు వంత పాడడం హిందువులు పైనే లాటించార్జ్ చేసి హిందువులని అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్యనీ, వెంటనే బేషరతుగా అరెస్టు అయిన వారందరినీ విడుదల చేసి దీనికి బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఎస్సై నర్సింహారెడ్డి, సిఐ పైన చర్యలు తీసుకోవాలని వీహెచ్పీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి నాయకులు వంకాయల బాబు, దాస్రాజు శ్రావణ్ కుమార్, పెంచల్ రాజు, వాణి, బిజెపి నాయకులు పి. నాగేశ్వరరావు, పి. కృష్ణ యాదవ్, పట్టు పోగుల ఆదినారాయణ, వివి రమణ, పోతురాజు మస్తానయ్య, హిమగిరిరాజు, తోట నగేష్, తోట శ్రీనివాసులు, రామయ్య ,గుణ వర్మ, తరుణ్, కుమార్ వివిధ హిందూ సంఘాల నాయకులు, రాజంపేట హిందూ బంధువులు పాల్గొన్నారు.

ఛలో విజయవాడ అడ్డుకోవడంపై నిరసన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంపై సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు తాహసీల్దార్ శోభన్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పోలీసులు అడ్డుకోవడాన్ని తప్పుపడుతూ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాంద్‌బాషతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

యువత పోరు కార్యక్రమం పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - బద్వేలు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా యువత పోరుకు సంబంధించిన పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి సి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వసతి దీవెన బకాయిలు పెద్ద ఎత్తున పేరుక పోయాయి విద్యార్థులు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేద విద్యార్థులు వ్యవసాయ బాటపట్టే పరిస్థితి కల్పించారన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 12వ తేదీన యువత పోరుకు అందరూ మద్దతు ఇవ్వాలని వైఎస్ఆర్ సీపీ నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డిమున్సిపాలిటీ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి మండల కన్వీనర్లు ప్రభాకర్ రెడ్డి మల్లేశ్వర్ రెడ్డి రవిచంద్ర రెడ్డి యద్దారెడ్డి గాజులపల్లి హరికృష్ణ రెడ్డి సిద్దు వెంకటసుబ్బారెడ్డి కౌన్సిలర్ ఆసన్ సత్యం వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలువైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎక్కువ మంది పిల్లల్ని కనమని చంద్రబాబు చెప్పడం విడ్డూరం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఎక్కువ మంది పిల్లల్ని కనమని ముఖ్య మంత్రి చంద్రబాబు పదేపదే చెప్పడం విడ్డూరంగా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రపంచంలో అధిక జనాభా వున్న దేశాలలో భారత దేశం మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రపంచంలో 242 దేశాలు వున్నాయని, ప్రపంచ జనాభా 809 కోట్లు ఉందన్నారు. ఇందులో మన దేశ జనాభా 144 కోట్లు. మొదటి స్థానం.చైనా జనాభా 142 కోట్లు.రెండవ స్థానం.అమెరికా జనాభా 34 కోట్లు.మూడవ స్థానంలో నిలిచిందన్నారు.ప్రపంచ జనాభాలో 18 శాతం మన దేశంలో ఉన్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా స్థానికులకే ఉద్యోగాలు అన్న నినాదం ఊపందుకుంటోంది.ప్రవాస భారతీయులు తిరిగి భారత్ కు వచ్చే పరిస్థితి ఉందన్నారు. పులిని చూచి నక్క వాతలు పెట్టుకున్నట్లుందన్నారు. జపాన్,దక్షిణ కొరియా దేశాలను చూచి భారత్‌లో కూడా జనాభా పెరగాలనుకోవడం సమంజసం కాదన్నారు. అవి అభివృద్ధి చెందిన దేశాలు. జపాన్ జనాభా 12కోట్లు,దక్షిణ కొరియా జనాభా 5 కోట్లు కాగా మన దేశ జనాభా 144 కోట్లు ఉందన్నారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా యువత కు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలి.అంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత దయనీయ పరిస్థితుల్లో దేశం ఉంటే ఇంకా పిల్లలను కనమని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోండి: బిజెపి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి గ్రామ పంచాయతీలో అవినీతి అధికారులపై చర్యలు తీసుకో వాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కడపలో జిల్లా పంచాయతి అధికారి రాజ్యలక్ష్మికి సోమవారం వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ 2019-2022మధ్య కాలంలో జరిగిన పంచాయితీ కార్యాలయంలో ఇష్టానుసారం ప్రజల వద్ద పన్నులు వసూలు చేసి ప్రభత్వానికి జమ చేయకుండా తమ స్వంతానికి 76లక్షల రూపాయలు పై చిలుకు మొత్తాన్ని వాడుకున్నట్లు తెలిపారు. అయితే వారి పై జిల్లా అధికారుల వద్ద విచారణ చేసి నివేదిక సమర్పించినా ఇంత వరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. అదే విధంగా ఇక్కడ అవినీతికి పాల్పడినాడనే నేపథ్యంలో జూనియర్ అసిస్టెంట్ ను డిప్యూటేషన్ మీద పోరుమామిళ్ల కు బదిలీ చేస్తే అక్కడ కూడా అవినీతి కి పాల్పడి తిరిగి వేంపల్లి కి వచ్చి ఇరవై నెలలుగా ఏపని చేయకుండా జీతం తీసుకుంటున్న అధికారి పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అన్నిరకాలగా పంచాయతీ అభివృద్దే ధ్యేయంగా పని చేసే వాళ్లనే నియమిస్తామని రాజ్యలక్ష్మి హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు రామచంద్రా రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రఘునాథ్‌ను పరామర్శించిన తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: వేముల పోలీస్ స్టేషన్‌లో సోమవారం కోర్టు కానిస్టేబుల్ రఘునాథ్‌ను మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పరామర్శించారు. రఘునాథ్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో చేయి విరిగింది.ఈ విషయం తెలుసుకున్న రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి వేముల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఓబయ్య, కాంగ్రెస్ నాయకులు బీగాల రామ కృష్ణ, అమర్ నాధ్ రెడ్డి, ఉత్తన్న,వెంకటేష్,అయిచర్ రమణ తదితరులు రఘునాథ్ ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

అంగన్వాడీల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : పనికి తగ్గ పారితోషికం ఇచ్చి అంగన్వాడీల ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తమ న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలని విజయవాడలో తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి వెళుతున్న అంగన్వాడీ వర్కర్లు హెల్పర్ల పైన కూటమి ప్రభుత్వం నిర్బంధాలను సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తీవ్రంగా ఖండించారు. సోమవారం నాడు స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ తలపెట్టిన ఛలో విజయవాడ మహా ధర్నాకు రైళ్లలో, బస్సుల్లో వెళ్తున్న అంగన్వాడీలను ఎక్కడపడితే అక్కడ అరెస్టులు చేయడం హేమమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడు అంగన్వాడీ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా గత ప్రభుత్వ కాలంలో 42 రోజుల అంగన్వాడి సమ్మెకు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం మద్దతు తెలిపి గత 11 నెలల కాలంలో అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు పెంచకపోవడం బాధాకరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వకపోయినా తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా అయినా వేతనాలు పెంచాలని గ్రాటిటి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగం అమలు కావడం లేదా ప్రశ్నించే హక్కును కోల్పోతున్నామా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూటమి ప్రభుత్వం తక్షణం స్పందించి అంగన్వాడీ వర్కర్లకు హెల్పర్లకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలి అన్నారు. ప్రస్తుత సమావేశాల్లో వారి న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్, జిల్లా సమితి సభ్యులు సావంత్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్రహణ మొర్రి పరీక్షలు

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల నియోజకవర్గం వేంపల్లిలో సోమవారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారి సహకారంతో ఉచిత గ్రహణ మొర్రి నిర్ధారణ పరీక్షలు 'సమగ్ర శిక్ష ' వారి ఆధ్వర్యంలో జరిపారు.ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష స్టేట్ ట్రైనింగ్ అండ్ ప్రోగ్రాం ఆఫీసర్ కల్పన హాజరు అయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన పిల్లలకి ఉచితంగా ఈ చికిత్సలు చేసి వారికి సహాయపడాలి అని తెలిపారు. ఈ శిబిరాన్ని సమగ్ర శిక్ష కడప ఏపీసి నిత్యానంద రాజులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బసవ తారకం హాస్పిటల్ డాక్టర్ ముకుంద రెడ్డి వారి బృందం సహాయక సెక్టోరియల్ అధికారులు ఐఈఆర్టీలు పాల్గొన్నారు.

గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- రామాపురం : వేసవికాలంలో ఆరు బయట నిద్రించేటప్పుడు ఇండ్లకు తాళాలు వేసుకొని ఇంటిసమీపంలో గొర్రెలు మేకల దొడ్ల వద్ద పశువుల పాకల సమీపంలో పడుకోవాలని ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆకాతాయిలు తాగుపోతులు ఎలాంటి చర్యలకైన పాల్పడవచ్చని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ చనికాయలపల్లెలో రామాంజనేయులు రవీంద్ర మురళీకృష్ణ నరసింహులు చెందిననాలుగు ఇండ్లకు బీగాలు పగలగొట్టి ఇంటిలోకి వెళ్లి విలువైన వస్తువు లేక పోవడంతో ఉన్న వస్తువులను చల్ల చెదురుగా వేసి వెళ్లిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ చంద్రశేఖర్ హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ సంఘటన జరిగిన విధానంపై ఆరా తీశారని వేసవిలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామాలలో రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ ఏర్పాటు చేస్తున్నారు.

సీత రామ లక్ష్మణ హనుమ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలో సిద్దవరమ్ పంచాయతీ లోగల జిల్లా వాండ్లపల్లి చెరువు ముందర పల్లి గ్రామంలోగల ప్రజలు నూతనంగా నిర్మంచిన సీత.రమలక్ష్మణ హనుమా విగ్రహాలకు సోమ వారం ఘనపతి పుజ హెూమం మంగళ హారతి మరియు మంగళ వారం కళాశారాధన నవగ్రహ హెూమం మరియు బుధవారం ఉదయం విగ్రహ ప్రణ ప్రతిష్ట కుంబాబీసెఖమ్ సీత రామ కళ్యాణం మంగళ హారతి మరియు మంగళ వారం మరియు బుదవారం అన్నదాన కార్యక్రమము నిర్వహిస్థున్నమని పంచాయతీ.లోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొనవల సిందిగా గ్రామ పెద్దలు మరియు.ప్రజలు కోరారు.

ఉరుసు ఉత్సవాలు. ప్రశాంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీ సమీపంలో వెలసిన శ్రీ సద్గురు సాయి దర్బార్ నగర్ లో వెలసిన శ్రీ సద్గురు హజరత్ దర్బార్ అలీషా వలి, శ్రీ రహమతుల్లా అలై బాబా జలీల్ మస్తాన్ వల్లి బాబా ఉరుసు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని తాసిల్దార్ రామాంజనేయులు. లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి, ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలపై స్థానిక గ్రామ పెద్దలతోనూ ఉరుసు నిర్వాహకులతోను సోమవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 13న గంధము 14న ఉరుసు ఉత్సవాలు రాత్రికి బెంగళూరు చెందిన అస్మా నిఖత్ ఖవ్వాలి. అలాగే నాగపూర్ చెందిన సలీం షైదా ఖవ్వాలి ఘనంగా నిర్వహిస్తున్నారు.15న తీర్థప్రసాదాలతో ముగుస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూర్చు ఉత్సవాలను హిందూ ముస్లింలు ఐకమత్యంతో ఎలాంటి అ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని వారు అన్నారు పూర్తి ఏర్పాటు ఉర్సు ఉత్సవాల్లో తాగు నీరు, పారిశుధ్యం, విద్యుత్ దీపాలు వంటి వాటిలో ఎలాంటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు గ్రామ పెద్దలకు దర్గా నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, దర్గా స్వామీజీ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అక్రమ లేఔట్లపై చర్యలు తీసుకోండి:బీజేపీ

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో అక్రమంగా వేస్తున్న అక్రమ లేఔట్లపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి యర్రనాగ్ భాస్కర్ రెడ్డి ,గాలివీడు మండల అధ్యక్షుడు గొట్లమిట్ట శ్రీనువాసులు డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ భాగ్యలతను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 928,1483 బుట్టిగారిపల్లె సమీపంలో కొందరు రియలేస్టేట్ వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూము లను ప్లాట్లుగా మలచి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారని ఆరోపించారు.అంతేగాక ఆభూములకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను కలుపుకుని అక్రమ వెంచర్లు వేస్తున్నారని తెలిపారు.తక్షణమే విచారణ జరిపి ప్లాట్ల విక్రయం నిలిపివేసి,అక్రమ లేఔట్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్ డిసి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఐపీ యాత్ర-2025

పోస్టర్ను ఆవిష్కరించిన మిట్స్ కళాశాల కరెస్పాండెంట్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) కలశాల నందు మేధో సంపత్తి ఆవిష్కరణ భవిష్యత్తును ఎలా రూపొందిస్తుందో అన్వేషించడానికి అంకితమైన రెండు రోజుల వర్క్షాప్ ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కలశాల ప్రాంగనములో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి చేతుల మీదుగా ఈవెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. కళాశాలలోని లోని మేధో సంపత్తి ఫెసిలిటేషన్ సెంటర్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ అన్నారు. ఈ నెల అనగా మార్చి 21 మరియు 22, 2025 తేదీలలో కళాశాల ప్రాంగణం లో ఈ వర్క్షాప్ జరుగుతుందని ఆయనన్నారు. ఈ కార్యక్రమం లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, సృజనాత్మక రచనలను రక్షించడం మరియు సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు స్టార్టప్‌లు, పరిశోధకులు మరియు పరిశ్రమ నిపుణులను శక్తివంతం చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు, ఈ వర్క్షాప్ భౌగోళిక సూచికలు, ట్రేడ్‌మార్క్‌లు, కాపీరైట్‌లు మరియు పేటెంట్‌లతో సహ మేధో సంపత్తి హక్కుల యొక్క కీలకమైన అంశాలను ఇందులో నిపుణులు వివరిస్తారని ఆయన అన్నారు. నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణల ప్రపంచంలో అవగాహన యొక్క ప్రాముఖ్యత ఎంతైనా ఉందని, ఈ వర్క్‌షాప్ పాల్గొనేవారికి నిపుణులు, విధాన నిర్ణేతలు మరియు పరిశ్రమ నాయకుల నుండి ప్రత్యేకమైన అంతర్దృష్టులను అందిస్తుందని, అలాగే టెక్నాలజీ షోకేస్‌లో అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించే అవకాశాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. పరిశోధకులు, విద్యావేత్తలు, వ్యవస్థాపకులు, చట్టపరమైన సలహాదారులు మరియు ఇంక్యుబేషన్ మేనేజర్‌లకు ప్రయోజనం చేకూర్చేలా ఈ వర్క్‌షాప్ రూపొందించబడింది అని, ముఖ్యంగా విధాన నిర్ణేతలు మరియు పరిశ్రమ అనుభవజ్ఞులతో వాటాదారుల చర్చలు, వ్యాపారాలు మరియు స్టార్టప్‌ల కోసం వ్యూహాలపై నిపుణుల సెషన్‌లు, పరిశోధకులు, పరిశ్రమ నాయకులు మరియు విధాన నిర్ణేతలతో నెట్‌వర్కింగ్ అవకాశాలు.పేటెంట్ దాఖలు, ట్రేడ్‌మార్క్‌లు మరియు కాపీరైట్‌లపై ఆచరణాత్మక మార్గదర్శకత్వం మొదలైనవి ఇందులో చర్చిస్తారని అన్నారు. దీనికి రిజిస్ట్రేషన్ రుసుము లేదని ఆయన అన్నారు. పరిశోధన, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడంలోను, వ్యాపార వృద్ధి మరియు విద్యా నైపుణ్యం కోసం మేధో సంపత్తిని ఉపయోగించు కోవడానికి అవసరమైన జ్ఞానం మరియు సాధనాలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడం ఈ జాతీయ ఐపీ యాత్ర 2025 లక్ష్యంని అన్నారు. ఇతర వివరాలకు 98483 60295, 8712655132, 8712655138, 8712655134 సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా, పరిశ్రమలు, స్టార్టప్‌లు మరియు ఆవిష్కర్తలకు మేధో సంపత్తి మరియు ఆవిష్కరణలకు సంబంధించిన వారి ఉత్పత్తులు, సేవలు మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఉచిత స్టాళ్లను అందించబడతాయి అని, ఈ స్టాల్స్ సహకారాన్ని ప్రోత్సహించడం, మేధో సంపత్తి హక్కులపై అవగాహనను ప్రోత్సహించడం మరియు పరిశోధకులు, వ్యవస్థాపకులు, పరిశ్రమ నిపుణులు మరియు విధాన రూపకర్తలలో నెట్‌వర్కింగ్ అవకాశాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో యెన్. ద్వారకనాథ్, ప్రెసిడెంట్, ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషన్ అకాడమీ, అడ్వైసర్ ఆర్డి డాక్టర్ తులసీరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ ఆర్ డి డాక్టర్ శివయ్య పాల్గొన్నారు.

కమ్యూనిజం అజేయమైనది

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర -బద్వేల్ : పట్టణంలోని జె.వి. భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏరియా సమితి ఆధ్వర్యంలో సోమవారం రాజకీయ వైజ్ఞానిక శిక్షణ తరగతులను సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రారంభించారు ఈ తరగతులకు ప్రిన్సిపల్‌గా సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు వ్యవహరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన విప్లవకర ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సాయిధంతిక రాజకీయ లపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన రజాకారులను తరిమికొట్టి పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ కానీ నేడు భారతదేశంలో అనేక సంస్కరణలో వచ్చాయని ఈ సంస్కరణలో పేదలను అభివృద్ధి పరచడంలో ఎంత మాత్రం ఉపయోగపడాలని లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యొక్క ఆర్థిక సామాజిక స్థితిగతులపై ఎప్పటికప్పుడు మెలకువగా ఉంటూ గమనిస్తూ దేశ చరిత్రలో సమగ్ర అభివృద్ధిలో సమగ్ర అభివృద్ధిలోతమ వంతు పాత్ర వహించాలని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని తెలిపారు ప్రతి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు రాజకీయ సైద్ధాంతిగా అవగాహన కల్పించుకోవాలని లేకుంటే మతోన్మాదులను ఎదిరించలేమని నేడు కేంద్రంలో నియంతృత్వ పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా అండగా నిలబడటం సిగ్గుచేటు అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ,పి.చంద్రశేఖర్ ఉపాధ్యాయుడు సావంత సుధాకర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా కార్యవర్గ సభ్యులు ఇమ్మానియేల్ పెంచలయ్య నాగేష్ విజయమ్మ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కడపలో సినీనటి కీర్తి సురేష్ సందడి

లాంచనంగా ది చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప : కడప నగరంలో ప్రముఖ సినీనటి కీర్తిసురేష్ సందడి చేసింది. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసినది. చెన్నై షాపింగ్ మాల్ 28వ షోరూమ్ను శనివారం లాంఛనంగా జ్యోతి ప్రజ్వల చేసి యజమానులు మర్రి వెంకటరెడ్డి, మర్రి జనార్ధన్రెడ్డి, వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. షాపింగ్ మాల్ కలియ తిరుగుతూ వస్త్రాలను పరిశీలించింది. కీర్తి సురేష్ను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. చేతులు ఊపుతూ అభివాదం చేస్తూ ప్రజలతో సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలకు దిచెన్నై షాపింగ్ మాల్లో షాపింగ్ చేయాలన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్స్ కేవలం రూ.99 నుంచే ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్సీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఎమ్మెస్సీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి,కులసచివులు ఆచార్య పి.పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య కెఎస్వీ కృష్ణారావు, డీన్ ఆచార్య ఎ.జి.దాము తో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య రఘునాథ రెడ్డి మాట్లాడుతూ జనవరిలో నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలు త్వరితగతిన విడుదల కు కృషిచేసిన పరీక్షల విభాగాన్ని అభినందించారు. బోటని, బయోకెమిస్ట్రీ, జియాలజి, మైక్రోబయాలజి, ఫిజిక్స్ ఎన్విరాన్మెంటల్ సైన్సు, జెనెటిక్స్ అండ్ జీనోమిక్స్ కాంపుటేషనల్ డేటా సైన్స్ కోర్సుల లో వందశాతం ఉత్తీర్ణత లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ సహాయ అధికారులు డాక్టర్ కె. శ్రీనివాసరావు, డాక్టర్ మమతా కుమారి పాల్గొన్నారు.

రెండునెలల అబార్షన్స్ గురించి ఆడిట్

విశాలాంధ్ర-కడప : పి సి పి ఎన్ డి టి నోడల్ ఆఫీసర్ మరియు డి ఐ ఓ డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ రబ్బాని గైనకాలజిస్ట్ రిమ్స్ కడప అధ్యక్షతన కడప డివిజన్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల కు సంబంధించిన జనవరి ఫిబ్రవరి నెల అబార్షన్స్ గురించి ఆడిట్ చేయడం జరిగినది. ప్రతి గర్భవతి స్కానింగ్ చేయించుకున్న తర్వాత స్కానింగ్ రిపోర్టును ఏఎన్ఎం దగ్గర ఉంచుకొనవలెనని, ఎక్కడ జరిగినది ఏ తేదీన ఏ హాస్పిటల్ నందు జరిగిన దన రిపోర్ట్స్ ఉండవలెనని డాక్టర్ ఉమామహేశ్వర్ కుమారు చెప్పారు.ఈ ఆడిట్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములు చెన్నూరు సి కె దిన్నె, నంది మండలం, పి కొత్తపల్లి ,వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అబ్దుల్ నబీ స్ట్రీట్ మొదలగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్వైజర్లు, ఏ ఎన్ ఎమ్స్, ఆశాలు పాల్గొన్నారు.